క్లుప్తంగా

నవ ధాన్యాల సాగుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న మాస్టర్ ట్రైనీ రమణ

సారవకోట: మండలంలోని చీడిపూడి రైతు భరోసా కేంద్రంలో గురువారం ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనీ రమణ నవ ధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వచ్చే ఖరీఫ్ సీజన్ తొలకరి వర్షాలకు ముందు నవ ధాన్యాలు సాగు చేయాలన్నారు. దీంట్లో ఎకరానికి 12 కేజీల విత్తనాలు చల్లుకోవాలని, తద్వారా నేల సారవంతం, తేమగా ఉంటుందన్నారు. దీని వల్ల నేలలో ఉండే సూక్ష్మజీవులు సమృద్ధిగా అభివృద్ధి చెంది, మొక్కలకు కావాల్సిన స్థూల పోషకాలు అందిస్తాయన్నారు. ఈ నవధాన్యాల సాగు వల్ల నేల కోతకు గురికాకుండా ఉంటుందని, పశువుల మేతకు ఉపయోగపడుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందిపాటు రమణమ్మ, జ్యోతమ్మ, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం

సారవకోట: మండలంలోని బుడితి గ్రామంలో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభించారు. ఈ నెల 17న శ్రీరామ నవమి పురస్కరించుకుని ఉగాది నుంచి 9 రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ప్రతీరోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు. 17న ఆలయ ప్రాంగణంలో సీతారాముల కల్యాణం ఉంటుందన్నారు.

41 మద్యం సీసాలు స్వాధీనం

కొత్తూరు: మండలంలోని సిరుసువాడకు చెందిన మహిళ వద్ద ఒడిశాకు చెందిన 41 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ స్టేషన్ ఎస్ఐ కె.శ్రావణి గురువారం తెలిపారు. నిందితురాలిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

6 మద్యం సీసాలు..

బూర్జ: మండలంలోని గుత్తావల్లి గ్రామానికి చెందిన చల్లా రవి ఆరు మద్యం సీసాలు తరలిస్తుండగా కొల్లివలస జంక్షన్ వద్ద పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై జి.వి.ప్రసాద్ గురువారం తెలిపారు. వీటి విలువ రూ.900 ఉంటుందన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

పోలాకి: మండలంలోని ఈదులవలస 11 కేవీ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనులు శనివారం చేపట్టనున్నారు. ఈ మేరకు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఈఈ జి.శంకరరావు గురువారం తెలిపారు. చిన్న ఈదులవలస, దీర్ఘాశి, సంతలక్ష్మీపురం, తోటాడ, రాళ్లపాడు, కిల్లాం, ముప్పిడి, కింజరాపువానిపేట, కొండలక్కివలస, గొల్లలవలస గ్రామాలతోపాటు ఆయా పరిధుల్లోని వ్యవసాయ బోర్లుకు సైతం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

హాల్ టికెట్ల విడుదల

బూర్జ: మండలంలోని ఓ.వి.పేట ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు హాల్ టికెట్లు విడుదల చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరం 2024–25కు గాను ఏప్రిల్ 21న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ పరీక్ష స్థానిక ఆదర్శ పాఠశాలలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్లను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయిలో ఉంటుందని, తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో రాయవచ్చునని అన్నారు.

ఎన్నికల కోడ్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పాతపట్నం సీఐ సాయి

మెళియాపుట్టి: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున యువతీ, యువకులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందని పాతపట్నం సీఐ నల్లి సాయి అన్నారు. మండలంలోని చీపురుపల్లి గ్రామంలో ప్రజలు, యువతతో గురువారం సమావేశమై ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వేదికగా, సామాజిక మాధ్యమాల్లో ఒకరినొకరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, దుష్ప్రచారాలు చేయద్దన్నారు. ఆవేశాలకులోనై శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గ్రామాల్లో ఇబ్బందికర వాతావరణం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎస్సై రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.



సారవకోట: పెద్దలంబలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఎల్.ఎన్.పేట: ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఘన స్వాగతం పలికిన దొంకలబడవంజ గ్రామస్తులు



ఆమదాలవలస రూరల్: వంజంగిలో జెడ్పీటీసీ సభ్యుడు గోవిందరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పేరాడ రమేష్



నరసన్నపేట: లచ్చుమన్నపేటలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న కేశవరాజు

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

- జగనన్నే మా నమ్మకం అంటున్న ప్రజలు
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి

ఆమదాలవలస: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని మెట్టక్కివలస, చిన్నికృష్ణానగర్, పుట్టవీధి తదితర ప్రాంతాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చట్ట సభల్లోనే కాకుండా పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో ఇలా అన్ని రంగాల్లోనూ అన్నివర్గాల వారికి సీఎం జగన్ సమాన ప్రాధాన్యత కల్పించారన్నారు. మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు బొడ్డేపల్లి అజంతా కుమారి, దుంపల శ్యామలరావు, మరాటి వెంకటేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు..

పాతపట్నం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్ర ప్రజలందరికీ మరింత మేలు జరుగుతుందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని తామర, తీమర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హులందరికీ సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు మంచు చంద్రయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, ప్రధాన కార్యదర్శి జి.రాము, పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘన స్వాగతం

ఎల్.ఎన్.పేట: మండలంలోని చింతలబడవంజ, దొంకలబడవంజ గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న అమలు చేసిన పథకాల కోసం ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, పార్టీ నాయకులు రెడ్డి రామారావు, పెనుమజ్జి విష్ణుమూర్తి, కొల్ల కృష్ణ, అన్నెపు లోహితుడు, ఎర్ర జనార్దన, బుడుమూరు సింహాచలం, లోచర్ల మల్లేశ్వరరావు, గెదేల శ్రీను, కొల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు పట్టం కట్టాలి

జలుమూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని బీసీ జోనల్ ఇన్‌చార్జ్, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. ఊడికలపాడు, కె.ఎల్.ఎస్.పేట, అబ్బాయిపేట, జోనంకి, గంగాధరపేట, వైఎస్సార్ జంక్షన్ తదితర గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, ధర్మాన రామలింగంనాయుడు, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, సర్పంచ్‌లు పైడి విశలరావు, జి.వి.రమణి, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, పి.రాజప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి..

ఆమదాలవలస రూరల్: వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి నాయకులంతా సమష్టిగా కృషి చేయాలని శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సోదరుడు రమేష్ అన్నారు. మండలంలో వంజంగి, కణుగులవలస, చీమలవలస, గాజులకొల్లివలస, బొబ్బిలిపేట, అక్కులపేట, తోటాడ, నిమ్మతొర్లాడ తదితర 30 గ్రామ పంచాయతీల్లోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ముఖ్య నాయకులను గురువారం కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయాల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుపై ఓటు వేయండి..

నరసన్నపేట: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని, నరసన్నపేటలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని మండల పరిషత్ విప్, ఎంపీటీసీ వైశ్యరాజు కేశవరాజు ఓటర్లుకు విజ్ఞప్తి చేశారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ లచ్చుమన్నపేటలో గురువారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు. కోరాడ చక్రధరుడు, మానెం శివ, తంగుడు తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్..

సారవకోట: పేదల పక్షపాతి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని పెద్దలంబ పంచాయతీలోని కురమన్నపేట, పెద్దలంబ, మూగుపురం, గోవర్ధనపురం పంచాయతీలోని గోవర్ధనపురం, అర్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య, ధర్మాన రామలింగంనాయుడు,. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, సర్పంచ్‌లు ఇప్పై షణ్ముఖరావు, కొండాల బాబూరాబు, బాడాన కృష్ణారావు, శంకరబాబు, సాధు సతీష్, పార్టీ ప్రచార కార్యదర్శి నిక్కు రాజశేఖర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యం

హిరమండలం: వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యమని పార్టీ యువనేత, ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ అన్నారు. పాతహిరమండలంలో గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న రెడ్డి శాంతిని, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ మండల కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, పీఏసీఎస్ డైరెక్టర్ అల్లు శంకర్ రావు, ఉప సర్పంచ్ వెలమల బాలరాజు, ఎంపీటీసీ సభ్యుడు వి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకం..

మెళియాపుట్టి: పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు శ్రావణ్ గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జోడూరు, దబ్బగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. మార్నింగ్ వాక్‌కు వెళ్తున్న రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, యువకులను కలిసి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, నాయకులు ఉదయ్‌కుమార్, పల్లి యోగి, సర్పంచ్ బి.జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆమదాలవలస: మెట్టక్కివలసలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



జలుమూరు: ఊడికలపాడులో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన పద్మప్రియ



పాతపట్నం: తీమరలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



జలుమూరు: గంగాధరపేట వైఎస్సార్ జంక్షన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కృష్ణచైతన్య



హిరమండలం: పాతహిరమండలంలో ప్రచారం చేస్తున్న ఓంశ్రీకృష్ణ



మెళియాపుట్టి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న శ్రావణ్

అభ్యుదయవాది జ్యోతిరావు పూలే



పాతపట్నం: పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న రిటైర్డ్ ఎంఈఓ దాసునాయుడు



కొత్తూరు: పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

పాతపట్నం: మహిళా విద్యకు ప్రోత్సహించిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని విశ్రాంత ఎంఈఓ పి.ఎస్.దాసునాయుడు అన్నారు. పూలే జయంతి సందర్భంగా స్థానిక కోర్టు కూడలిలోని ఆయన విగ్రహానికి దాసునాయుడు, రామరాజు గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంఈఓ మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల పక్షాన నిలబడిన వ్యక్తి పూలే అని అన్నారు. కె.రాధాకృష్ణ, ఎస్.షణ్ముఖరావు, జె.మృత్యుంజయరావు, బి.సోమేశ్వరరావు, ఆర్.కోదండరామ్, ఐ.రాజా, ఎస్.శ్యామలరావు, ఆర్.బాబూరావు, ఆర్.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని గురువారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు చోడవరపు నరసింహమూర్తి, పాతపట్నం నియోజకవర్గం కో ఇన్‌చార్జి, జిల్లా కార్యదర్శి వలురౌతు ప్రసాదరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఉపాధ్యక్షుడు వేలంపూడి వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి బూరాడ భాస్కరరావు తదతరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు త్రినాథులు

ఎల్.ఎన్.పేట: రానున్న స్వారత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని సీఎంగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి పిలుపునిచ్చారు. మండలంలోని మొదుగువలస ఆర్ఆర్ (చిన్నకొల్లివలస) కాలనీ, యంబరాం గ్రామాలకు చెందిన జెడ్పీటీసీ కిలారి త్రినాథులతో పాటు పార్టీ నాయకులను కలిశారు. ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాల కోసం, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేసిన అభివృద్ధి పనుల కోసం ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని మరోసారి గెలిపించుకుందామన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు కింతలి చిరంజీవి, లోచర్ల మల్లేశ్వరరావు, ఈగల చిన్నారావు, ముగడ దివాకర్, ముగడ జనార్దన, బలగ గోవిందరావు, తలసముద్రం శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



చెక్కు అందజేస్తున్న కె.విశ్వేశ్వరరావు

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి నగరానికి చెందిన కె.కె.విశ్వేశ్వరరావు తన మనుమడు సూర్యసుధీర్ పేరిట గురువారం రూ.లక్ష విరాళాన్ని చెక్కు రూపంలో ఈవో ఎస్.చంద్రశేఖర్‌కు అందజేశారు. దాతల ప్రోత్సాహంతోనే వందలాది మందికి నిత్యాన్నదానం అందుతోందని ఈవో తెలిపారు. రూ.లక్షకు మించి విరాళాలిచ్చిన దాతలకు రథసప్తమి వంటి పర్వదినాలో డోనర్ పాసులు అందజేస్తామని చెప్పారు.

ఉపాధి పథకం నిర్వీర్యం

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం

కొత్తూరు: వామపక్షాల పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉపాది హామీ పథకం చట్టాన్ని నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం అన్నారు. మండలంలోని మెట్టూరు బిట్–3 ఆర్ఆర్‌కాలనీకి చెందిన వేతనదారులతో ఉపాధి పని వద్ద గురువారం మాట్లాడారు. ఒకపూట మాత్రమే పనులు చేయించాలని డిమాండ్ చేశారు. 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో నిధులు ఎక్కువగా కేటాయించాలని డిమాండ్ చేశారు. దాసరంకి మంగన్న, వాలిపల్లి దశమి, అడివరపు శ్రీరాములు, పిన్నింటి శేషగిరి, గణపతిరావు, మీసాల మోహన్ రావు, మంజేటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చండీయాగ ఉత్సవాలు ప్రారంభం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషి మాత ఆలయంలో చండీయాగ సహిత సహస్ర ఘటాభిషేకం, పంచాయతన యాగ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యా యి. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో తొలిరోజు అమ్మవారికి సుప్రభాత సే వ, గోపూజ, మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, పరిషత్, దీక్షాధారణ, రక్షాబంధన, రుత్విక్ వరుణ, మండప ఆవాహన, అగ్ని ప్రతి ష్ఠాపనం జరిగాయి. రుత్వికుల ఆధ్వర్యంలో మహాలింగార్చన సహిత మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం 13 పట్టు చీరలతో చండీ హోమం నిర్వహిస్తున్న ట్లు అర్చకులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్



నరసన్నపేట: జామియా మసీద్ వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



పాతపట్నం: ప్రహరాజపాలెం మసీద్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నరసన్నపేట: స్థానిక జామియా మసీద్ ఆవరణలో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని సందడిగా నిర్వహించారు. మత గురువు అరాఫత్ ముస్లిం సోదరులతో ఉపవాసదీక్షలను విరమింపజేశారు. అనంతరం ప్రార్థనలు చేశారు. నియోజకవర్గంలోని పరసర గ్రామాలకు చెందిన ముస్లింలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు షేక్ బీబీ, ముస్లిం సంఘ ప్రతినిధులు ఎండీ మదీన్, ఎండీ అజ్జు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరాజపాలెంలో..

పాతపట్నం: మండలంలోని ప్రహరాజపాలెంలో ఉన్న కామ్రాన్ మసీద్‌లో అఫీజ్ షాజహాన్ గురువు ఆధ్వర్యంలో రంజాన్‌ను గురువారం నిర్వహించారు. మసీద్‌లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రామరాజు ముస్లీం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. షేక్ చాంద్, షేక్ ఇబ్రహీం, షేక్ మొహిద్దిన్, షేక్ సలీం, సయ్యద్ మదాన్, సయ్యద్ జమాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

20 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు

పాతపట్నం: మండలంలోని తెంబూరు గ్రామ సచివాలయం పరిధిలో పనిచేస్తున్న 20 మంది వలంటీర్లు గురువారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ సెక్రటరీ రవీంద్రకు అందజేశారు. తెంబూరు గ్రామ సచివాలయం పరిధిలో 23 మంది వలంటీర్లు పని చేస్తున్నారు. తెంబూరు, పెద్దలక్ష్మీపురం, సరియాపల్లి పంచాయతీలకు చెందిన వలంటీర్లు రాజీనామా చేశారు. రానున్న ఎన్నికల్లో పాతపట్నం ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించేందుకు సైనికుల్లా పనిచేస్తామన్నారు.